ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126

Regd. H. 309

ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గో రా శా స్త్రి

క్రొత్తగా వచ్చాయి!
హోం డూమ్ లుంగీలు మరియు ప్రసిద్ధి చెందిన దక్షిణభారత శాఖ కాండు లుంగీలు
సరసమైన ధరలకు లభిస్తాయి.
Sangam CLOTH CENTRE
అబిడ్ రోడ్ హైదరాబాద్

ఇబ్బంది లేకుండా మంచి సర్వీసుకు
వెంకటేశ్వర రోలింగ్ షట్టర్స్
గిర్డ్ అండ్ విండోస్ తయారు చేయువారు
శ్రీ వెంకటేశ్వర రోలింగ్ షట్టర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్క్స్
మెం: 1 న్యూబోయిగూడ సికింద్రాబాద్
ఫోన్ 74878

సంపుటి : 14 సంచిక 35 * సికిందరాబాద్ 10—11—1973 శనివారం * 4 పేజీలు : 14 పైసలు

తిరిగి ముఖ్యమంత్రి పదవికై కేంద్రాన్ని ఒప్పించడానికి పి. వి. యత్నాలు

రాష్ట్రంలో మంత్రివర్గం ఏర్పాటు మరికొంత ఆలస్యమయే సూచన

న్యూఢిల్లీ, నవంబరు 9 (పి టి ఐ) ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి వి. నరసింహారావు నేటి సాయంత్రం ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీతో సమావేశమైనారు ముఖ్యమంత్రిగా తిరిగి తనకే అవకాశం ఇవ్వాలని నిన్న, నేడు కేంద్ర నాయకులతో చర్చలలో ఆయన అభ్యర్థించినట్లు తెలుస్తున్నది

ఆంధ్ర ప్రదేశ్‌లో మంత్రివర్గం ఏర్పాటు కొంత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి

రాష్ట్ర కాంగ్రెస్ లెజిస్లేటర్ పార్టీ నాయకత్వం గురించి ప్రధానితో జరిపిన చర్చలలో ప్రస్తావన రాలేదని శ్రీ పి వి. నరసింహారావుకు నన్నిహితమైన వర్గాలు తెలిపాయి

నాయకుని ఎంపిక చేయవలసిన ప్రధాని ఇంకా ఒక నిర్ణయానికి రాలేనని దీనివల్ల వ్యక్తమౌతున్నది

ప్రధానితో సమావేశానంతరం శ్రీ పి వి నరసింహారావు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ శంకర్‌దయాళ్ శర్మను కలుసుకొని సుమారుగా గంటసేపటికి పైగా చర్చలు జరిపారు

ప్రధాని ఇందిరాగాంధీతోను శ్రీశంకర్ దయాళ్ శర్మతోను చర్చలలో ఆంధ్ర ప్రదేశ్‌లోని ప్రస్తుత పరిస్థితిని సింహావలోకనం చేయడం జరిగినట్టు శ్రీ పి వి నరసింహారావు విలేకరులతో అన్నారు

కొత్త నాయకుని ఎన్నిక లెజిస్లేటర్ పార్టీలోనే జరగాలని తానుకోరుతున్నట్టుగా వెలువడిన వార్తలపై వ్యాఖ్యానించడానికి ఆయన నిరాకరించారు.

కోరినమేర చార్జీలు హెచ్చేవరకూ సమ్మె

టాక్సీ, ఆటో డ్రయివర్ల ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 9

నగరంలో టాక్సీ, ఆటోరిక్షా డ్రయివర్ల సమ్మె నేటి మూడవ రోజున కూడా కొనసాగింది టాక్సీ కనీస ఛార్జీ రూపాయన్నర ఉండేట్టు కిలోమీటర్‌కూ ఒక రూపాయికి ఆటో కనీస ఛార్జీ 70 పైసలు ఉండేట్టు కిలోమీటర్‌కు 50 పైసలకు పెంచేవరకూ సమ్మె కొనసాగుతుందని టాక్సీ—ఆటో డ్రయివర్ల సమన్వయ సమితి ప్రకటించింది.

సూర్యబింబానికి అడ్డుగా బుధగ్రహ పయనం

న్యూఢిల్లీ, నవంబర్ 8 (పి టి ఐ)

బుధ గ్రహం రేపు సౌరమండలం మీదుగా, అంటే నింబానికి అడ్డుగా పయనిస్తుంది. భూమిని దిగువ సూర్యునిపై నున్న మచ్చలాగా ఒకవైపునుండి మరోవైపునకు పయనిస్తూ కనిపిస్తుంది.

మనదేశంలో అంతటా గ్రహణం కాంతి ఈ సంఘటన పాక్షికంగా కనిపిస్తుంది

బుధ సూర్యబింబాన్ని మసిపూసిన అద్దంనుండిగాని, నలుపు అద్దం నుండిగానీ చూడాలిగానీ, నల్లటిఅద్దంలేకుండా నేత్రకంటితో చూడకూడదు పట్టిచిందితో చూడటం ప్రమాదకరమని, ఏ గిన కాగత పత్రంలో తీసుకోవాలనీ అబ్జర్వేటరీ డైరెక్టర్ తెలియజేశారు

1970వ సంవత్సరం మే 9వ తేదీన బుధ గ్రహం ఇలా సౌరమండలంమీదుగా పయనించింది. తిరిగి 1986వ సంవత్సరం నవంబర్ 18వతేదీన ఈ గ్రహం సంభవిస్తుంది

రాష్ట్ర రాజకీయవర్గాల ఊహాగానాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ — లెజిస్లేటర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీ పి. వి. నరసింహారావును తక్షణమే ఢిల్లీకి రావలసిందని అధిష్ఠానవర్గం కబురుపంపడం, ఆయన బయలుదేరి వెళ్ళడంతో అక్కడి రాజకీయవర్గాలలో పెక్కు రకాల ఊహాగానాలు చెలరేగుతున్నాయి.

నాయకత్వంనుండి వైదొలగవలసిందని కోరడానికే అధిష్ఠానవర్గంవారు శ్రీ పి వి నరసింహారావుని పిలిపించారని అయన వ్యతిరేకులు చిత్రిస్తున్నారు. లెజిస్లేటర్ కాంగ్రెస్ పార్టీలోని వివిధ గ్రూపుల మధ్యగల సంబంధాలను గురించి ఆయన అభిప్రాయాలను తెలుసుకోవడానికే పిలిపించారని ఆయనకు అనుకూలురైనవారు చెబుతున్నారు.

ఏమైనప్పటికీ నాయకత్వ సమస్య తానున్న కొన్ని రోజుల్లోనే పరిష్కారం కాగలదని ఉభయ వర్గాలవారు, ఢిల్లీలో

(మిగతా 2వ పేజీలో)

దీక్షిత్, పంత్‌లతో పి. వి. సమాలోచనలు

దేశీయాంగ మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి శ్రీ కె సి పంత్‌తో కూడా శ్రీ పి వి నరసింహారావు చర్చలు జరిపారు.

నేటి చర్చలలో రాష్ట్ర నాయకత్వం ప్రస్తావన రాలేదని శ్రీ పి వి కన్నిహితులైన వారు చెబుతున్నప్పటికీ ఆ సమస్య పరిష్కారం సహజంగానే తలెత్తుతున్నది శ్రీ దీక్షిత్‌తో నిన్న రాత్రి ఆయన సుదీర్ఘంగా చర్చించారు.

నాయకత్వ సమస్యపై ప్రధాని నిర్ణయానికి తాను అడ్డుగా కాగలనని తెలుపుతూ 297 మంది సభ్యులతో కూడిన రాష్ట్ర కాంగ్రెస్ లెజిస్లేటర్ పార్టీలో తనకే మెజారిటీ ఉన్నదని కేంద్ర నాయకులకు చెప్పనున్నారు శ్రీ పి వి. నరసింహారావు యత్నిస్తున్నట్లు తెలుస్తున్నది

ఈ వారాంతంలో శ్రీ శంకర్‌దయాళ్ శర్మ హైదరాబాద్‌కు వచ్చిన సందర్భంలో 124 మంది విధాన సభ, విధాన పరిషత్ సభ్యులు ఆయనను కలుసుకొని, శ్రీ పి వి. నరసింహారావును ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు

బొంబాయి తీరంలో సహజ వాయువు లభ్యం

న్యూఢిల్లీ నవంబర్ 9 (పి టి ఐ)

బొంబాయి తీరంలో సహజ వాయువు లభించే అవకాశాలు కనిపించాయి. 1606 మీటర్ లోతున ఆ సూచనలు కనిపించాయి. ఆ సహజ వాయువును వినియోగంలోకి తీసుకువచ్చిన: ఆర్థికంగా కూడా లాభకరంగా ఉంటుందా లేదా అనే విషయం 4600 మీటర్ల లోతుకు తవ్వితే కానీ నిర్ధారణకాదు 1606 మీటర్ల లోతున లభించడమే ఆశాజనకమైన అంశమని శాస్త్రజ్ఞులు చెప్పారు మూడు వేల మీటర్ల లోతుకు తవ్వితే కాని తమకు లభిస్తుందా లేదా అనేది నిర్ధారణకాదు

'బస్సు చార్జీలు పెంచే సంకల్పం లేదు'

ఆర్.టి.సి. అధికారి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 9

పెట్రోల్ డీజిల్ ఆయిల్ ధరలు పెరిగి నప్పటికీ ఆర్ టి సి బస్సు చార్జీలు పెంచే సంకల్పం ప్రస్తుతానికి లేదని కార్పొరేషన్ అధికారి ఒకరు నేడు ఇక్కడ చెప్పారు

ఆయిల్ ధరలు ఇటీవల పెరగడంవల్ల అదనంగా పడనున్న 80 లక్షల రూపాయలు కార్పొరేషన్ వెచ్చించవలసి వస్తుందని ఆయన చెప్పారు

నగరంలో ఆటోలు, టాక్సీల డ్రైవర్లు సమ్మె చేస్తున్న కారణంగా ప్రయాణికుల సౌకర్యార్థం బస్సుల సంఖ్య పెంచాలని కార్పొరేషన్ యోచిస్తున్నట్టు ఆయన చెప్పారు

పెద్దగా వర్షాలు కురవని కాలంలో తిరిగిన మంచి బస్సులను ఇప్పుడికే నడపుతున్నట్టు ఆయన చెప్పారు

జీడిపప్పు పరిశ్రమలో కనీస వేతనాలు

హైదరాబాద్, నవంబర్ 9

జీడిపప్పు పరిశ్రమలో పని చేసే కార్మికులు సిఐటియు పిలుపునిచ్చిన కనీస వేతనాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది

ఈ వేతనాలను గురించిన అధికార ప్రకటన గెజెట్‌లో వెలువడిన తేదీ నుండి ఈ వేతనాలు అమలులోకి వస్తాయి.

కరణ్ సింగ్‌కు ఆరోగ్య శాఖ అప్పగింత

కార్మికశాఖనుండి జి. వెంకటస్వామి బదలీ: మరికొన్ని శాఖలలోకూడా మార్పుల ప్రకటన

న్యూఢిల్లీ నవంబర్ 9 (పి టి ఐ)

కేంద్ర మంత్రివర్గంలోని ఇద్దరు కాబినెట్ మంత్రులు ముగ్గురు సహాయమంత్రులు నలుగురు ఉపమంత్రులకు సంబంధించిన మంత్రిత్వ శాఖలను మార్చుతూ నేడు ప్రకటించారు

ఈ మార్పులు ప్రధాని ఇందిరకు పౌర విమాన టూరిజం మంత్రిత్వశాఖను నిర్వహించిన డా. కరణ్ సింగ్‌కు ఆరోగ్య శాఖ అప్పగించడం తదితరాలను నిర్వహిస్తారు

కమ్యూనికేషన్లమంత్రి శ్రీ రాజ్‌బహదూర్ ఇప్పుడు తనకు ఇంతవరకు ఉన్న శాఖలతోపాటు పౌర విమాన, టూరిజం శాఖలనుకూడా అదనంగా నిర్వహిస్తారు

డాక్టర్ కె ఎల్ రావు రాజీనామా సమర్పించిన కారణంగా ఆయన ఇంతవరకు నిర్వహించిన సమాచార మంత్రిత్వ శాఖలను ఇప్పటివరకు హోంశాఖ సహాయమంత్రిగా ఉన్న శ్రీ కె సిసుందర్ నిర్వహిస్తారు ప్రధానమంత్రి నిర్వహిస్తున్న అణుశక్తి ఎలక్ట్రానిక్స్, స్టీలు విషయాల మంత్రిత్వశాఖలు సంబంధించిన పార్లమెంటరీ వ్యవహారాలు కూడా శ్రీ పి. వి. మోదీకే

ఆరోగ్య శాఖకు సహాయమంత్రిగా ఉన్న శ్రీ కె సిసుందర్ నిర్వహిస్తున్న అణుశక్తి ఎలక్ట్రానిక్స్, స్టీలు విషయాల మంత్రిత్వశాఖలు సంబంధించిన పార్లమెంటరీ వ్యవహారాలు కూడా శ్రీ పి. వి. మోదీకే

ఆరోగ్య శాఖకు సహాయమంత్రిగా ఉన్న శ్రీ కాదిమ్కార్ ఇక సరవరాలు, పునరావాస విషయాల మంత్రిత్వ శాఖను నిర్వహిస్తారు.

ఇంతవరకు సరవరాల మంత్రిగా ఉన్న శ్రీ పానబాక లక్ష్మి పెట్రోలియం—రసాయన శాఖ మంత్రిగా పనిచేస్తారు

ఉపమంత్రుల శాఖలు

శ్రీ జి వెంకటస్వామికి సహా నలుగురు ఉపమంత్రుల శాఖలు మార్చారు

ఇంతవరకు కార్మిక పునరావాసశాఖలో ఉపమంత్రిగా ఉన్న శ్రీ జి వెంకటస్వామి ఇకముందు సరవరాలు—పునరావాస శాఖలో ఉపమంత్రిగా వ్యవహరిస్తారు

ప్రస్తుతం కార్మిక పరిశ్రమల శాఖలో ఉపమంత్రిగా ఉన్న శ్రీ సిద్ధేశ్వర ప్రసాద్ ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖలో ఉపమంత్రిగా వ్యవహరిస్తారు

ప్రస్తుతం ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖలో ఉపమంత్రిగా ఉన్న శ్రీ కాంగోవిందా పర్మ కార్మికశాఖ ఉపమంత్రిగా వ్యవహరిస్తారు

పెట్రోలియం రసాయనిక విషయాల శాఖలో ఉపమంత్రిగా ఉన్న శ్రీ దలీప్ సింగ్ కరీపరిశ్రమశాఖలో ఉపమంత్రిగా నియమించారు

డాక్టర్ కె. ఎల్. రావు రాజీనామా ఆమోదం

న్యూఢిల్లీ, నవంబరు 9 (పి టి ఐ)

కేంద్ర మంత్రివర్గానికి డాక్టర్ కె. ఎల్. రావు సమర్పించిన రాజీనామాను రాష్ట్రపతి ఆమోదించినట్టు అధికారికంగా ప్రకటించారు

విజయవాడలో టీ, కాఫీల ధరలు తగ్గింపు

విజయవాడ నవంబర్ 9 (పి టి ఐ)

రేపటినుండి టీ కాఫీల ధరలను తగ్గించనట్టు విజయవాడ హోటళ్ళ యజమానులు ప్రకటించారు

ముడి పదార్థాల ధరలు పెరిగాయనే కారణంతో హోటళ్ళ యజమానులు ఇటీవల టీ, కాఫీలతోసహా పెక్కు ఇతర పదార్థాల ధరలను కూడా పెంచివేశారు

హోటళ్ళ యజమానుల ధరలను పెంచడంవల్ల విద్యార్థి కార్యాచరణ సమితి నిరసన ప్రకటించి ఉద్యమం సాగించవలసిన పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరిక చేయడంతో జిల్లా అధికారులు కలిగించుకొని సమస్యను పరిష్కరించారు.

కోర్కెల సాధనకై సమ్మెకు సిద్ధపడాలని గని కార్మికులకు పిలుపు

కొత్తగూడెం నవంబర్ 9 (పి టి ఐ)

డిసెంబర్ 15 తేదీ బదులుగా నవంబర్ ఒకటో తేదీనుండే 89 రూపాయల అత్యాధిక సమాయం సాధించడానికి కనీసం 28వ లాభాంశంగా నమ్మి జరపడానికి, అతర్వాత అవసరమైతే నిరవధికంగా సమ్మె కొనసాగించడానికి సిద్ధం కావాలని, భారత జాతీయ గని కార్మిక సమాఖ్య కార్యదర్శి, కొత్తగూడెం కార్మికుల నేత వి.వి.ఎస్ సత్యనారాయణ శ్రీ గుప్త గని కార్మికులకు పిలుపు ఇచ్చారు

నిన్న ఇక్కడ ఏర్పాటయిన ఐ ఎన్ టి యు సి సభలో మాట్లాడుతూ, కార్మికుల వేతనాలు పెంచడంలో గని యజమానులు వివక్షమెలారని ఆయన ఆరోపించారు

ఆంధ్ర ప్రదేశ్ సింగరేణి కాంట్రాక్టర్ సంఘ అధ్యక్షుడు శ్రీ ఎన్ నారాయణరెడ్డి అధ్యక్షత వహించారు.

విజయవాడలో టీ, కాఫీల ధరలు తగ్గింపు

విజయవాడ నవంబర్ 9 (పి టి ఐ)

రేపటినుండి టీ కాఫీల ధరలను తగ్గించనట్టు విజయవాడ హోటళ్ళ యజమానులు అంగీకరించారు

ముడి పదార్థాల ధరలు పెరిగాయనే కారణంతో హోటళ్ళ యజమానులు ఇటీవల టీ, కాఫీలతోసహా పెక్కు ఇతర పదార్థాల ధరలను కూడా పెంచివేశారు

హోటళ్ళ యజమానుల ధరలను పెంచడంవల్ల విద్యార్థి కార్యాచరణ సమితి నిరసన ప్రకటించి ఉద్యమం సాగించవలసిన పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించడంతో జిల్లా అధికారులు కలిగించుకొని సమస్యను పరిష్కరించారు.

వాటర్‌గేట్ టేపులు సరిగా వినపడటం లేదని కోర్టులో సాక్ష్యం

వాషింగ్టన్, నవంబర్ 9 (రాయిటర్)

వాటర్‌గేట్ టేప్ రికార్డింగులు మొత్తం మీద సరిగా వినపడటంలేదని కొన్నిభాగాలు అసలే వినపడటంలేదని పెంటాగన్ అంతరంగిక కార్యదర్శి శ్రీమతి రోజ్ మేరీ వుడ్ చెప్పారు సెప్టెంబర్ నెల 29వ తేదీ నుండి వాటర్‌గేట్ స్పెషల్ ప్రాసిక్యూటర్ ఆర్చిబాల్డ్ కాక్స్ టేపులకోసం సమన్లు పంపించిన టేపులను తాను వింటున్నానని, మాటలన్నీ సరిగా వినపడటం లేదని మేరీ వుడ్ డిస్ట్రిక్ట్ కోర్టులో చెప్పారు

ఆమె యీవారం విన్న టేపులలో కొన్ని భాగాలు అసలే వినపడటం లేదనే వైట్ హౌస్ అధికారి వక్రవచన దృష్టిపరత్వం పేరిగా ఆమెను అడిగారు

'చమురు సరఫరాలో కోత ప్రసక్తి లేదు'

సౌదీ అరేబియా స్పష్టీకరణ

న్యూఢిల్లీ నవంబర్ 9 (పి టి ఐ)

భారతదేశానికి సరఫరాలో చమురులో ఏ మాత్రం కోత విధించే ప్రసక్తి లేదనీ ఇంతకుముందువలెనే ఆ సరఫరా కొనసాగుతుందని మన పక్షుత్వానికి సౌదీఅరేబియా తెలిపింది

ఇక్కడి సౌదీ అరేబియా దౌత్యాధికారి సోమన్ అలీ బాసర్ ఆ వరమాన్ని విదేశాంగశాఖ అధికారులకు అందజేశారు

భారత దేశానికి సరఫరాదారే చమురు తగ్గిస్తున్నట్టు వచ్చిన వార్తలనుతూసి తమ పక్షుత్వాన్ని విదారించారని, భారతదేశాన్ని సంబంధించినంతవరకూ అటువంటి కోతలేమీ లేవనీ, మామూలుగానే సరఫరా సాగిపోగలదనీ తమ పక్షుత్వం స్పష్టంచేసినట్టు విదేశాంగశాఖ అధికారులతో సమావేశమైన అనంతరం ఆయన పత్రకర్తలకు చెప్పారు

చమురు సరఫరాపై అరబ్ రాజ్యాలు విధించిన కోత కేవలం ఇజ్రాయేలు ఇతర దేశాలకు సరంలేదే తప్ప మిత్ర రాజ్యాలకు కాదని ఇక్కడి అడ్వర్టైజింగ్ బృంద వాయకుడు రసిది పతిశాలేకరులు గోష్ఠిలో మాట్లాడుతూ చెప్పారు.

భారతదేశం మిత్రదేశాలజాబితా ఇంతకుముందు అంగీకరించిన మేర చమురు సరఫరా కొనసాగగలదని ఆయన చెప్పారు

అయితే, ఇంతకుముందు ప్రయోజనం చమురు కంపెనీలు, సౌదీ అరేబియా పక్షుత్వ సంస్థ అయిన పెట్రోమిన్ పరిచయించిన కోత అలాగే ఉంటుందో లేక రద్దు అవుతుందో సౌదీ అరేబియా దౌత్యాధికారి స్పష్టంగా చెప్పలేదు.

పెట్రోమిన్‌తోసహా ఏ కంపెనీ తరఫున తాను మాట్లాడజాలనని సౌదీ అరేబియాలోని ఉన్నతాధికారులు తనకు తెలిపిన వర్తమానాన్ని అందజేశానని ఆయన చెప్పారు

ఆ దౌత్య కార్యాలయ వర్గమానం తప్ప మరే వివరణ అందలేదనీ, అయితే త్వరలోనే మొత్తం వివరం స్పష్టం కాగలదనీ భారత పక్షుత్వ వర్గాలవారు నేటి రాత్రి ఇక్కడ చెప్పారు.

నేడు లభించిన హామీదృష్ట్యా, లోగడ విధించిన కోతను ఉపసంహరించుకుంటూ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌కు పెట్రోమిన్ వర్తమానం పంపవచ్చని పరిశీలకులు భావిస్తున్నారు.

సరఫరాలో కోత విధిస్తూ కాలిఫోర్నియా కంపెనీ ప్రకటించిన నిర్ణయంలో మార్పు ఉండకపోవచ్చునని భావిస్తున్నారు

ఆ కంపెనిద్వారా మనదేశానికి సరఫరా అయే చమురు ఇరాన్ నుండి లభిస్తుంది కనుక సౌదీ అరేబియా నుండి కాదు మొత్తం మీద చమురు సరఫరా తగ్గినదనే కారణం పై కాలిఫోర్నియా ఆ కోత విధించింది

చమురు సరఫరాలో కోత విధించిన మరో కంపెనీ అయిన ఎస్సోకు సౌదీ అరేబియా నుండి అరామ్‌కో అనే సంస్థ ద్వారా లభిస్తుంది. నేటి హామీ దృష్ట్యా అరామ్‌కో అనే కంపెనికి కూడా సౌదీ అరేబియా పక్షుత్వం వర్తమానం పంపగలదని ఆ విధంగా ఎస్సో విధించిన కోత కూడా రద్దు కాగలదని భావిస్తున్నారు

ఈ సంవత్సరం గత కొమ్మిది నెల్లో లేసిన సరఫరా మేర మిత్ర రాజ్యాలకు సంబంధించినంత వరకూ చమురు సరఫరా జరుగవలసిందేనని కోత విధించేటప్పుడు ఆ అంశాన్ని పాటించాలని మిత్ర రాజ్యాలకు సరఫరా పోగా మిగిలినది ఇతర దేశాల మధ్య పంచాలనీ అరామ్‌కో అనే సంస్థకు సౌదీ అరేబియా పక్షుత్వం స్పష్టం చేసిందని మన పక్షుత్వానికి సౌదీ అరేబియా పక్షుత్వం ఇచ్చిన హామీని ఆ సంస్థపాటిస్తే ఎస్సో ద్వారా మనకు ఆ సంస్థ పూర్తి మేర చమురు సరఫరా జరుగవలసి ఉంటుంది

ఈజిప్టు, సిరియాలకు సోవియట్ ఆయుధాల రవాణా కొనసాగింపు

వాషింగ్టన్, నవంబరు 9 (యు పి ఐ)

రెండురోజుల విరామం ఏర్పాటు ఈజిప్టు సిరియాలకు సోవియట్ ఆయుధాల రవాణా నిన్నటినుండి తిరిగి ప్రారంభమవుతుందని అమెరికా విదేశాంగ ప్రతినిధి తెలిపారు

గత అది సోమవారాలలో సోవియట్ యూనియన్ ఆయుధ సరఫరా ఎందుకు నిలిపివేసిందో తెలియదన్నారాయన.

భారత-కెనడాల చర్చలు పూర్తి

న్యూఢిల్లీ నవంబర్ 9 (పి టి ఐ)

ఆర్థిక, సాంకేతిక, శాస్త్ర విజ్ఞానిక రంగాలలో భారత-కెనడాలమధ్య సహకార సాధనకై ఉభయ దేశాల ప్రతినిధి వర్గాల మధ్య జరిగిన చర్చలు ఈ రంగాలలో భవిష్యత్తులో గణనీయమైన సంయుక్త కార్యక్రమాలను గురించిన ఇతోధిక అవగాహనతో నేడు ముగిసినవి

'ఇజ్రాయేల్‌తో తెగతెంపుల ప్రసక్తి లేదు'

జపాన్ ప్రకటన. అరబ్ రాజ్యాలతో సంప్రదింపులకు యోచన

టోక్యో, నవంబర్ 9 (పి టి ఐ)

అరబ్ రాజ్యాలనుండి చమురు సరఫరా మామూలుగా కొనసాగాలంటే ఇజ్రాయేల్‌తో సంబంధాలు రద్దుకావలసే అవసరం లేదనే అభిప్రాయం సంస్థకు అధికారికంగా రావన్నదానికి అధికార వర్గాలద్వారా వచ్చినమాట జపానేనని అయితే అదేని జపాను అంగీకరించి పోవడం లేదని జపాన్ విదేశాంగశాఖ ప్రతినిధి చెప్పారు

అనధికారికంగా వచ్చిన ఆ సూచనల గురించి పక్షుత్వం పరిశీలించడం లేదని కూడా ఆయన చెప్పారు

జపాన్ అవసరాలలో 80 శాతం మేర చమురు అరబ్ రాజ్యాలనుండే సరఫరా అవుతుంది. అందువల్ల ఎట్టి ఆటంకం లేకుండా చమురు సరఫరా జరిగేటట్టు చూసుకునే విషయం విదేశాంగ మంత్రిని కానీ అంతర్జాతీయ వాణిజ్య మంత్రినికానీ అరబ్ రాజ్యాలకు పంపాలని జపాన్ యోచిస్తున్నది

అరబ్ రాజ్యాలతో జపాన్‌కు ఎప్పుడూ స్నేహ సంబంధాలే ఉన్నాయని ఇక పర్షియాసియా సమస్యకు సంబంధించి 1967 లో భద్రత మండలి ఆమోదించిన తీర్మానాన్ని అమలుపరచడమే ప్రత్యామ్నాయం అని ఆ ప్రతినిధి వివరించారు.

కాశ్మీర్‌లో అలజడి రెచ్చకొట్టడానికి భుట్టో యత్నాలు సిరద్ధకం

ముఖ్యమంత్రి మీర్ కాశిమ్ ప్రకటన

శ్రీనగర్, నవంబరు 9 (పి టి ఐ)

కాశ్మీర్‌లో అలజడి రెచ్చకొట్టాలని పాకిస్తాన్ ప్రధాని భుట్టో ఇచ్చినట్టు చెబుతున్న పిలుపు పూర్తిగా నిరర్థకమైనదని కాశ్మీర్ ముఖ్యమంత్రి సయ్యద్ మీర్ కాశిమ్ నేడు ఇక్కడ పౌర ప్రముఖుల సమావేశంలో చెప్పారు

రాష్ట్రం వివిధ ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల మద్దతు సమీకరించే ఉద్దేశంతో పౌర ప్రముఖుల కమిటీ ఒక అనధికార సంస్థను ఏర్పాటు చేశారు.

ఒక భుజకరాంతాలు శాంతియుతంగా హరాలో జరపాలని కాశ్మీర్ ప్రజలకు భుట్టో పిలుపు ఇచ్చాడు మరో అర్థంలేనిదనుకున్న విధానమని మీర్ కాశిమ్ అన్నారు. కాశ్మీర్‌లో అలజడి రెచ్చకొట్టవలసిందిగా భుట్టో కొత్త విధానం చేపట్టాడా వివరం కావడం తక్కువ మని అన్నారు

ప్రశాంత పరిస్థితులకు భంగం కలిగించడానికి విచ్ఛిన్నకారకులు యత్నించవచ్చునని జారీపట్ల అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి పౌరులకు హెచ్చరిక చేశారు

జమ్మూ-కాశ్మీర్ భారత దేశంలో అంతర్భాగమనే యదార్థాన్ని భారత దేశంతో మూడుపార్శ్వ యుద్ధంద్వారా పాకిస్తాన్ ప్రజలు ఈ పాడికి తప్పక గమనించి ఉంటారని మీర్ కాశిమ్ చెప్పారు

అక్రమ కాశ్మీర్‌లో ఇటీవల పక్షాలు విడి స్వాతంత్ర్యంలో తుట్టెలేసిన పరిణామాలు బట్టి కాశ్మీర్ పరిస్థితి వివరాలు ఇక్కడుండే ప్రజలకు కూడా తమ పార్టీ వ్యవహరిస్తుందని మీర్ కాశిమ్ అన్నారు.

శాంతి పరిస్థితులకు భంగం కలిగించడానికి విచ్ఛిన్నకారకులు యత్నించవచ్చునని జారీపట్ల అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి పౌరులకు హెచ్చరిక చేశారు

ప్రజలకు సమాచారం తెలియజేయడానికి ఏర్పాటు చేసిన సమావేశంలో తన దేశ ప్రజలకు సమస్యలపై చర్చించడానికి ఇష్టపడుతున్నట్టు కనిపిస్తున్నదని ముఖ్యమంత్రి చెప్పారు

అట్టి సంప్రదింపులకు కార్యాచరణకు పిలుపునిచ్చే అవకాశాలు కొందరు ఉండవచ్చునని, అయితే పాకిస్తాని నాయకుల విధానాలలో కాశ్మీర్ ప్రజలకు విశ్వాసం లేదని వారు తెలుసుకోవాలని మీర్ కాశిమ్ హెచ్చరించారు

భుట్టో ప్రకటనపై అఫ్జల్ బేగ్ విమర్శ

ఆక్రమిత కాశ్మీర్ భూభాగాన్ని పాకిస్తాన్‌లో ఒక రాష్ట్రంగా రేయదలచిన యత్నాలను ప్లెబిసైట్ ఫ్రంట్ అధ్యక్షుడు మీర్జా అఫ్జల్ బేగ్ తీవ్రంగా వ్యతిరేకించారు.

పాకిస్తాన్ ప్రధాని భుట్టో ఇటీవల ఆ విధంగా చేసిన వక్తవ్యాన్ని ఆయన ఖండించారు

పాకిస్తాన్ ఆక్రమణలో ఉన్నదేనని ఆ ప్రాంతం ఎప్పుడూ సముచిత ప్రదేశం కలదని బేగ్ నేడు ఇక్కడ పార్టీ కార్యకర్తల సమావేశంలో చెప్పారు

ఇది భాగాలు కాశ్మీరు ప్రజలు ఒకటోట తూర్పుని తమ భవితవ్యాన్ని నిర్ణయించుకోవలసిన దే ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్నదనే విషయాన్ని ఆయన ఎత్తిచూపారు

పాకిస్తాన్ ప్రధాని భుట్టో ఇటీవల ఆ విధంగా చేసిన వక్తవ్యం ఆక్రమిత కాశ్మీర్ ప్రజలకు ఆమోదయోగ్యమైనదేనని ఆయన పేర్కొన్నారు. కాశ్మీర్ విలీనం సమస్యకు ప్రత్యామ్నాయ పరిష్కారం ఏదీ చెప్పారు

ఆక్రమిత కాశ్మీర్ ప్రజలకు ఆమోదయోగ్యమైనదేనని ఆయన పేర్కొన్నారు. కాశ్మీర్ విలీనం సమస్యకు ప్రత్యామ్నాయ పరిష్కారం ఏదీ చెప్పారు

శాంతి పథకానికి ఇజ్రాయేల్, ఈజిప్టు సమ్మతి

వాల్డెమ్‌కు కిసింజర్ లేఖ: అమెరికా ప్రకటన

వాషింగ్టన్, నవంబర్ 9 (ఎ ఎఫ్ పి)

పర్షియాసియాలో శాంతి సాధనకు చర్యలు ప్రారంభించడానికి అనువుగా యుద్ధ విరమణ సూత్రాలను ఇజ్రాయేల్, ఈజిప్టులు ఆమోదించినట్టు అమెరికా ప్రభుత్వం నేడు ప్రకటించింది.

ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి వాల్డెమ్‌కు అమెరికా విదేశాంగ మంత్రి కిసింజర్ పంపిన లేఖ పూర్తి పాఠాన్ని వైట్ హౌస్ ప్రకటించింది దాని లో యుద్ధ విరమణకు భద్రతా మండలి చేసిన విజ్ఞప్తి పూర్తిగా అమలుపరచడానికి ఇజ్రాయేల్, ఈజిప్టు అంగీకరించడం. అక్టోబరు 22వ తేదీనాడు ఉన్న స్థానాలకు ఇరుపక్షాలూ తమ తమ సేనలను ఉపసంహరించుకోవడంపై వెంటనే చర్చలు ప్రారంభించడానికి అంగీకరించడం, సూయజ్ పట్టణానికి ఆహారం, నీరు మందులు సరఫరా. హామీలు ప్రజలలో గాయపడిన వారినందరినీ ఆ పట్టణంనుండి తరలించడం, సూయజ్ కాలువ తూర్పు దిశకు సైనికేతర సరఫరాలు నిరాటంకంగా కొనసాగేటట్టుచూడడం కైరో-సూయజ్ రోడ్డులో ఇజ్రాయేలు జప్తు చేసిన స్థానాలే సమితి బలాలను నియోగించడం, రోడ్డు చివర సూయజ్ పట్ట సరకరాల పర్యవేక్షణలో ఇజ్రాయేల్ అధికారులను కూడా నియోగించడం ఆ రోడ్డులో సమితిబలాలను నియోగించడానికి ఇతర గాయపడినవారి పేర్లు యర్రాఖ్ దీల పరటాయింపు కార్యక్రమాన్ని పాల్గొంటిలడమనే అరు అంశాలూ కిసింజర్ తమ లేఖలో ఉదహరించారు ఐక్యరాజ్యసమితి ప్రతినిధుల సమక్షంలో కైరో సూయజ్ రోడ్డులో ఇజ్రాయేల్ ఈజిప్టు ప్రతినిధులు రేపు ఆ ఒప్పందంపై సంతకాలు చేస్తారని అమెరికా అధికారి ప్రకటించారు.

యుద్ధ విరమణ అనులు ఒప్పందంపై సంతకాలు జరగడంతో సంవత్సరం ఆఖరు లోగా సుస్థిర శాంతి సాధనకు చర్చలు ప్రారంభం కాగలవని అమెరికా అధికార వర్గాల వారు విశ్వసిస్తున్నారు

పర్షియాసియాలో సుస్థిర శాంతిసాధనకు దోహదకరమయే రీతిలో యుద్ధవిరమణకు రూపొందించిన సూత్రంపై ఈజిప్టు, ఇజ్రాయేల్ అంగీకారానికి వచ్చినట్టు కిసింజర్ తో సమావేశం చేస్తున్న అమెరికన్ అధికారులు నేడు చెప్పారని రియాద్‌నుండి రాయిటర్ విలేకరి వ్రాసారు.

చైనాతో సంబంధాలు మెరుగయే అవకాశం

విదేశాంద మంత్రి స్వరణ్ సింగ్

(ఆంధ్రభూమి)

న్యూఢిల్లీ, నవంబర్ 9 (పి టి ఐ)

చైనాతో భారతద

పంచాంగం

శనివారం, నవంబర్ 10

క్రోధి నామ సంవత్సర దక్షిణాయన శరదృతౌ కార్తీక పూర్ణిమ పాడ్యమి తెల్లవారు గం. 7-57 నిముల వరకు. తదుపరి కృష్ణ పాడ్యమి తెల్లవారు జామున గం. 11-24 నిముల వరకు తర్వాత కృత్తిక నక్షత్రం ఉదయం గం. 10-11 నిముల నుండి గం. 11-39 నిముల వరకు.

దినమంతయూ సర్వసాధారణముగా శుభము

ఉదయము క్షౌరంగ సంబంధ విషయములకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ శుభము

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపారపు ఒప్పందములకూ, గృహములు కూడులు కొనుగోలు చేయుటకూ, బహిరంగ సభలకూ శుభము

వ్యాపార రంగం:- నెంది బంగారు ముడి స్థాపులు షేర్ల ధర హెచ్చుకు నూనెలు, నూనెగింజలు, వత్తి జనపనార యథాస్థితముగా నుండును.

ఆంధ్రభూమి

శనివారం, నవంబర్ 10, 1973

వాగ్దానాల నిత్య సంతర్పణ

ప్రజలనిత్యమూ వలలకు యింత భారీ యెత్తున వాగ్దానాల సంతర్పణ చేసే పాలకవర్గం మన దేశంలోతప్ప ప్రపంచంలో యింకెక్కడా ఉండదు - చేసిన వాగ్దానాల్ని మరుక్షణంలో అవలీలగా మర్చిపోగల్గే పాలకవర్గం కూడా ఎదేశంలోనూ ఉండదు - "ఎదేశ మేగినా, ఎందు కాలిడినా-" మన పాలకులందరి పాలకులు తారసిల్లడం అనంతవరం:- ఏరికి ఏరే సాటి:- కేంద్ర ప్రణాళికా మంత్రి శ్రీ ద్వారకాప్రసాద్ ధార్‌గారు మొన్న ఢిల్లీలో ఒకానొక సమావేశంలో మాటాడుతూ, ఏమన్నారు:- ఐదవ ప్రణాళిక మొదట రెండు సంవత్సరాల కాలం లోనూ "లోటు బడ్జెటు" పద్ధతి నిలుపు చేయుస్తారట:- వచ్చే ఐదు సంవత్సరాలలోనూ "ద్రవ్యోల్బణ-రహిత" మార్గంలో అభివృద్ధి పథకాలు అమలు జరగాలి కనుక, బడ్జెటు లోటును బాగా తగ్గించాలనీ, వీలైతే బడ్జెటులోటు అనేదిలేకుండా జాగ్రత్తపడాలనీ ప్రణాళికా సంఘంవారు కేంద్ర ప్రభుత్వానికి సలహా యిస్తారట - లోటు బడ్జెటు విధానాన్ని రెండు సంవత్సరాలపాటు- కనీసం- వాయిదా వెయ్యడం సాధ్యమేనని ధార్‌గారు హామీ యిచ్చారు:- ద్రవ్యోల్బణానికి అవకాశంలేని పద్ధతిలోమాత్రమే ప్రణాళికపథకాలు అమలు జరుగుతాయని చెప్పారు:- ఎంచేతంటే, ధరలకు సుస్థిరత్వం కలిగితప్ప పథకాలను ఫలవంతంగా నిర్వహించడంకుదరదు: ద్రవ్యోల్బణాన్ని అరికట్టితేతప్ప ధరలు నిలకడగా ఉండవు:- అంచేత లోటు బడ్జెటు అనేది లేకుండా చూస్తాము - ధరల పెరుగుదలను నిరోధిస్తాము:"-అంటూ శ్రీ ధార్‌గారు రెండు వాగ్దానాలు చేశారు.

ఒక్క ముక్కలో చెప్పాలంటే శ్రీ ధార్‌గారు మహిమలు ప్రదర్శిస్తానని మాటయిస్తున్నారు: మహిమలుచేసే శక్తి ఉంటేగాని, ఇప్పట్లో యీ స్థితిలో,- ధరల్ని స్థిరీకరించడమూ, లోటు బడ్జెటు అను విరమించడమూ, పాలకుల తరంకాదు:- జీవనావసర వదార్థాల ధరల్ని ఒక పద్ధతి ప్రకారం పెంచుకుంటూపోతున్న ప్రభుత్వమే, ధరల్ని సిరీకరిస్తానని హామీ యివ్వడం వేళాకోళం కాక మరేమిటి:- సరిగ్గా ధార్‌గారు హామీ యిచ్చినరోజునే రేషన్ గోధుమల ధరను హెచ్చిస్తూ కేంద్రప్రభుత్వం జారీ చేసింది:- యీనెల మొట్టమొదటే బియ్యం ధర పెంచింది:- నిన్నగాక మొన్న అకస్మాత్‌గా పెట్రోలూ, పెట్రోలియం పదార్థాలూ. ధరల్ని ప్రభుత్వం అమాంతం పెంచడంతో అన్ని వర్గాల ప్రజలకూ నెత్తిమీద పిడుగు పడినంత పనైంది:- దాని తాకిడి నుండి యిప్పటికి ఎవరూ తెరుకోలేదు:- అలాంటి ప్రభుత్వం ధరల్ని స్థిరీకరించగలదా:- ఇంక బడ్జెటు లోటు వ్యవహారం చూద్దాము:- మొన్న పెట్రోలుమీద వేసిన ఎక్సయిజ్ సుంకం ద్వారా కేంద్రానికి అదనంగా 800 కోట్లరూపాయిలకు పైగా ఆదాయం వస్తుంది:- అలాంటి ఎక్సయిజ్ సుంకాలు మరి కొన్నింటిని భారీగా వేస్తే, బడ్జెటుకు లోటు అనేది ఉండదు:- లోటుకు సరిపడినంత ఆదాయం తెచ్చే ఎక్సయిజ్ పన్నులు వేసుకుంటూ పోతే సరి:- అప్పుడు ఒకవిధంగా లోటుబడ్జెటు విధానానికి స్వస్తి చెప్పినట్లే అవుతుంది:- ఐతే ఒకహామీ నెరవేర్చినా, తత్ఫలితంగా ద్రవ్యోల్బణం మరింత విజృంభిస్తుంది:- ధరలు యింకా విశ్వరూపం ధరిస్తాయి:- శస్త్రచికిత్స విజయవంతంగా జరిగినా, రోగి మాత్రం మరణించాడన్న సామెతగా వ్యవహారం తయారవుతుంది.

లాభంలేదు:- శ్రీ ధార్‌గారు మనంగా హామీ యిచ్చినా, పాటించడం ప్రభుత్వంవారి తరంకాదు:- యింతకాలం నుండి పాలకులు అనుసరిస్తూ వస్తున్న అపావక ఆర్థికవిధానాలు జాతీయార్థిక వ్యవస్థను అయోమయంలో పడేశాయి:- కేంద్రం ద్రవ్యవిధానాలు గందరగోళం జాపతు:- సోషలిజం అనేది కేవలం నినాదాలకే పరిమితం:- ఆచరణలో మాత్రం పాలకులు ధనికస్వాములకే సకల సదుపాయాలూ, అందించి, ధనికుల్ని యింకా యింకా కుబేరుల్ని చేస్తున్నారు:- 80 శాతం ప్రజల పేదరికాన్ని యింకా ఎక్కువ చేస్తున్నారు:- అధిక ధరలకు మూల కారణమేమిటి? దాచేస్తే దాగని సత్యాన్ని పాలకులు నిరాకరిస్తున్నారు:- పాలకులు అనుసరిస్తున్న విధానాల మూలంగా అదాయాలలో వివరీతమైన వ్యత్యాసాలు వచ్చిపడ్డాయి:- వికరాదాయ వర్గాలవారినీ, సామాన్యులనూ, ధనికులు దోచుకునేందుకు అన్నివిధాలా అనువైన నవవిధానాలనే పాలకులు అమలు చేస్తున్నారు:- అక్రమ ధనార్జన నక్షుపాయాలనూ, అదాయాల దారుణ వ్యత్యాసాల్నీ, అరికట్టే మార్గాల్ని ఏవైనా ధార్‌గారు సూచించగలరా:- ఒకవేళ సూచించినా, వాటిని కేంద్రం అనుసరించేటట్లు చెయ్యగలరా:-

అధిక ధరలవల్ల రాసులకొద్దీ ధనం అక్రమంగా అర్జిస్తున్న ధనిక వర్గాల వారికి ప్రభుత్వాలమీదా, పాలకులమీదా ఉన్న ప్రాబల్యం యింకా అంతాకాదు.- తెరవెనుకనుండి వాళ్లే పదవీ రాజకీయాలను శాసిస్తారు. తమకు కావలసిన రీతిలో మలుచుకుంటారు - వాళ్లకు అధికధనాన్ని చేకూర్చే విధానాలనే ప్రభుత్వం అమలు చేస్తుంది:- ఉదాహరణకు చక్కెర విషయం తీసుకుందాము - "లెవీ" ధరా, స్వేచ్ఛావ్యాపారం ధరా-యిలా రెండు ధరల్ని ప్రభుత్వం అనుమతించింది:- ద్వంద్వ విధానం దేనికి:- కారణం ఉందిమరి:- బీహార్, ఉత్తరప్రదేశ్‌లలోని చక్కెర పరిశ్రమ యజమానులే ప్రభుత్వం చక్కెరపాలసీని నిర్ణయిస్తారు:- స్వేచ్ఛావిక్రయం పేరిట దేశాన్ని దోచుకుంటారు:- పాలకవర్గంవారి పార్టీకి "గుప్తవిరాళాలు" నిరంతరం కావాలి:- కోట్లాది రూపాయిలు కావాలి:- చక్కెర పరిశ్రమవారు భారీ విరాళాలిస్తున్నారు:- అన్ని పరిశ్రమలలోనూ యిదే పద్ధతి:- బ్యూరోక్రసీ అధికారులూ, పాలకవర్గమూ, వాణిజ్య, పారిశ్రామిక వర్గాలవారూ, కలిసి, లాలూచీపడి, తమ స్వప్రయోజనాలను కాపాడుకుంటూ, కుబేరులవుతూ,- బుద్ధిపూర్వకంగా కొరతల్ని సృష్టిస్తూ, ప్రజలకు మాత్రం కుప్కుబాగ్దానాల సంతర్పణలు చేస్తుంటారు:-

వార్నర్ హిందుస్తాన్ చైర్మన్ వకీల్ మృతి

హైదరాబాద్, నవంబర్ 9

వార్నర్ హిందుస్తాన్ లిమిటెడ్ చైర్మన్ శ్రీ యస్. వి. వకీల్ నిన్న హాంబర్గ్ (జర్మనీ)లో హఠాత్తుగా మరణించారు. ఆయన వయస్సు 46 సంవత్సరాలు. ఆయనకు భార్య నలుగురు పిలలు కలరు. వ్యాపార సంబంధమైన పనిపై ఆయన యూరప్ వెళ్ళారు. బొంబాయిలోని పమలా బ్రాంచ్ వాదులలో ఒకరైన శ్రీ ఎన్ వి వకీల్ ఇంజా పెక్టు కంపెనీకు చైర్మన్‌గా డైరెక్టర్‌గా కూడా ఉన్నారు.

ఆయన మృతిపట్ల సంతాప సూచకంగా నేడు వార్నర్ హిందుస్తాన్ ఫ్యాక్టరీ మూసివేసారు ఫ్యాక్టరీలో ఒక సంతాపసభ జరిగింది. ఆయన ఆత్మశాంతికి సభికులు ఒక నిముషం మౌనం పాటించారు

ఫ్యాక్టరీ ప్రొడక్షన్ కంట్రోలర్ డాక్టర్ ఎం సి గుప్త ప్రసంగిస్తూ శ్రీ వకీల్ మృతి వల్ల దేశాభివృద్ధికై కృషి చేసిన గొప్ప పారిశ్రామికవేత్త మన్నదర్శకుణ్ణి దేశం కోల్పోయిందని అన్నారు. హైదరాబాదులో వార్నర్ హిందుస్తాన్ ఫ్యాక్టరీతో సహా దేశంలో పెక్కుచోట పెక్కు పరిశ్రమల స్థాపనకు ఆయన మార్గదర్శకుడని శ్రీ గుప్త అన్నారు.

పి. వి. యత్నాలు

(1వ పేజీ తరువాయి

జరుగుతున్న దర్శనం గురించి ఎప్పటికప్పుడు తెలుసుకొంటున్న వారుకూడా ఏకీభవిస్తున్నారు.

శ్రీ పి వి నరసింహారావు వ్యక్తిగతంగా ఢిల్లీ నుండి వస్తున్న వార్తలకు కాబినెట్ కొందరి పేరుకు అనీ ఆంధ్రప్రదేశ్ వ్యవహారాలకు కేంద్ర మంత్రివర్గ రాజకీయ వ్యవహారాల కమిటీ గత మంగళవారం నాడు తర్చించివదన్న వార్త ఆ కోణం దెబ్బతినే అని ఆయనకు అనుకూలురైనవారు పేర్కొంటున్నారు. తీరా విచారించగా కేంద్ర మంత్రివర్గ కమిటీ ఆంధ్ర వ్యవహారాలను చర్చించలేదని తెలిసినదని వారు వివరించారు.

పథాని నిర్ణయాన్ని తిరస్కరిస్తూ రాష్ట్ర కాంగ్రెసులోని అన్నివర్గాల వారు అంగీకరించడంతో నాయకత్వం కాంక్షిస్తున్న వారి తిరస్కార వచనం అబద్ధమైనది. పథాని తమ నిర్ణయం ప్రకటించే వరకు నాయకత్వం మార్పు జరగుతుందా లేక వస్తుంది నాయకుడే కొనసాగుతాడా అనేది ఎవరూ బహిరంగా చెప్పడానికి ఏ మాత్రం ఆస్కారం లేదు.

రాష్ట్ర విభజనకై సూర్యాపేట అభ్యుదయ విద్యార్థిసంఘం అభ్యర్థన

సూర్యాపేట నవంబర్ 9

ఆంధ్రప్రదేశ్‌ను రెండు రాష్ట్రాలుగా విభజించాలని కోరుతూ ఇదివరలో ఖమ్మం జిల్లా సత్తుపల్లి నగరిలో జరిగిన జిల్లా విద్యార్థి అభ్యుదయ సంఘం ఒక తీర్మానంలో విజ్ఞప్తి చేసింది శ్రీ కందుకూరి బుద్ధయ్య అధ్యక్షత వహించారు "పత్యేక తెలంగాణా" పొందడానికి డి ఎమ్ కె జెండాపై తెలుగువారు కొమ్మను చిహ్నంది అది తమ ఉద్యమానికి చిహ్నంగా నిర్ణయించుకున్నారు.

పటిపల్లి వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవం

హైదరాబాద్, నవంబర్ 9

శ్రీ పటిపల్లి వేంకటేశ్వరస్వామి దేవస్థానం (వంకేశ్వరమా పట్నం)లో పతి సంవత్సరంవలెనే ఈరోజు నవంబరు 9 నుండి 11 వరకు బ్రహ్మోత్సవం జరుగుతుంది. కా కిక శు॥ 18 శుక్రవారం ఉదయం హోమం, అన్నదానం: రాత్రి కళ్యాణం శనివారం రథోత్సవం, ఆదివారం ఉదయం చక్రతీర్థం

రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల డి. ఏ. పెంచాలనివిజ్ఞప్తి

సికింద్రాబాద్, నవంబర్ 9

అహార ధాన్యాలు, వంటనూనెలు, కిరోసిన్‌తోసహా నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంగా పెరుగుతున్నప్పుడికీ రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు ఇతరులకు కేంద్రోద్యోగులతో సమానమైన కరువుభత్యాన్ని మంజూరు చేయకపోవడంపట్ల నిరసిస్తూ ఆ సోషల్ డెమొక్రటిక్ ఏ సెక్రటరీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష కార్యదర్శులు శ్రీ రామకోటేశ్వరరావు, శ్రీ పదాపవర్మ ఆందోళన వ్యక్తం చేసారు.

విప్లవ రచయితల విడుదలకు నల్లగొండ న్యాయవాదుల విజ్ఞప్తి

నల్గొండ, నవంబర్ 9

ఆంధ్రరాష్ట్ర కరువుపరిస్థితుల గురించి ఇటీవల అరెస్టుచేసిన విప్లవ రచయితలు శ్రీయుతులు వరవరరావు ఎమ్ టి ఖాన్ వరలు రచనలందు తక్షణం విడుదల చేయాలని నల్గొండ పట్టణానికి చెందిన 17మంది న్యాయవాదులు ఒక సంయుక్త ప్రకటనలో గవర్నరుకు, గవర్నరు సలహాదారు శ్రీ సరీనకు విజ్ఞప్తి చేశారు

ప్రకటనపై శ్రీయుతులు కొండపాక మురళీధరరావు, పి ఆర్. రంగారావు, కె లక్ష్మారెడ్డి, కె వెంకటనారాయణ, డి గోపాలరావు, మహ్మద్ అలీ, కె ఇంద్రారెడ్డి, అబ్దుల్‌రజాక్, అబూ మహ్మద్ అలీ పాలస్వీయిని, ఎ. రామ్‌రెడ్డి, పి రామ్‌రెడ్డి, డి. వి జి మూర్తి, జి. జగన్నాథ, సీతారామయ్య ఎ వేణుగోపాలరావు జాలీ హుసేన్, కొమ్మరాజు మురళీధరరావు సంతకాలు చేశారు

మధ్యప్రదేశ్‌లో వెదురు అడవుల జాతీయకరణ

భోపాల్, నవంబర్ 9 (పి టి ఐ)

వెదురు అడవులను "పలాయ్" అడవులను జాతీయం చేస్తున్నట్లు మధ్యప్రదేశ్ ప్రభుత్వం వేరు ప్రత్యేక గెజెట్‌లో ప్రకటించింది. ఈ ప్రకటన నేటి నుండే అమలులోకి వస్తుందని అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

మధ్యప్రదేశ్ అటవీ ఉత్పత్తుల చట్టంలో జాతీయం చేసిన అడవుల జాబితాలో వెదురు అడవులను పలాయ్ అడవులను చేర్చడానికి ఈ చట్టాన్ని సవరిస్తూ ఒక ఆర్డినెన్సును కూడా నేడే జారీ చేశారు

విధాలకు చెందిన ఓరియంట్ పేపర్ మిలుకు సరఫరా లేక వెదురుగడలపై చెల్లింపవలసిన రాయల్టీ రేటుపై ముఖ్యమంత్రి పి సి సేథీకి అధికారమిస్తూ శ్రీ సి పి తివారీకి మధ్య ఉత్పన్నమైన వివాదాన్ని పురస్కరించుకొని వెదురు అడవులను జాతీయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం జూన్‌లోనే నిర్ణయించింది.

వెదురు సరఫరా గురించి లోగడ ఓరియంట్ పేపర్ మిల్లుతోనూ, ప్రభుత్వరంగంలోని నేపా న్యూసిప్రింట్ ఫ్యాక్టరీతోనూ లోగడ కుదుర్చుకున్న ఒప్పందాలు ఈ ఆర్డినెన్సుద్వారా రద్దవుతాయని అధికార ప్రతినిధి చెప్పారు.

5 లక్షల వ్యయంతో మారెడుపల్లిలో మార్కెట్ నిర్మాణం

సికింద్రాబాద్, నవంబర్ 9

బయలుపడిన రూపాయల వ్యయంతో మారెడుపల్లిలో మార్కెట్ నిర్మించడానికి మునిసిపల్ కార్పొరేషన్ ఒక పథకాన్ని సిద్ధంచేసింది. నెయిండ్ జాన్‌పర్తి పరిసరాలలో ఈమార్కెట్‌ను నిర్మిస్తారు.

బిలకలగూడాలో మార్కెట్ నిర్మాణానికి మునిసిపల్ కార్పొరేషన్ పరిహారం లక్షల రూపాయలు మంజూరు చేసింది బిలకలగూడా మార్కెట్ నిర్మాణానికి కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసరు శ్రీ సి ఎస్. శాస్త్రి ఇదివరకే శంకుస్థాపన చేసారు

కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసరు శ్రీ సి ఎస్. శాస్త్రి సికింద్రాబాద్ డివిజన్ అదనపు కమిషనర్ శ్రీ శంకరరావు దేశాయి వేరు సికింద్రాబాదులో రోడ్ మరమ్మతు కార్యక్రమాన్ని తనిఖీచేసారు సిటిప్లానర్ శ్రీ సి కె రెడ్డి అదనపు ఇంజనీరు శ్రీ పసం దరావు అదనపు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శకుంతలాదేవి వారివెంట ఉన్నారు

5 లక్షల బేళ్ళ మేర జనపనార ఎగుమతి

ప్రభుత్వ నిర్ణయంపై మంత్రి చటోపాధ్యాయ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 9 (పి టి ఐ)

జనుము పంట బాగా ఉన్నందున 5 లక్షల బేళ్ళ మేర ముడిజనుము ఎగుమతికి అనుమతించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

ఆ ఎగుమతుల వల్ల జనపనార ఉత్పత్తిదారులకు సరియైన ధర లభించగలదని తమ మంత్రివర్గ శాఖకు చెందిన పార్లమెంటరీ సలహా సంఘ సమావేశంలో మాట్లాడుతూ వాణిజ్య మంత్రి చటోపాధ్యాయ నేడు చెప్పారు

'ప్రజా ప్రభుత్వం ఏర్పడేలోగా వేతనాల హెచ్చింపు'

తెలంగాణా నానగెజిటెడ్ ఉద్యోగుల నాయకుని విజ్ఞప్తి

హైదరాబాదు, నవంబరు 9 (పి టి ఐ)

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడేలోగా రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు కేంద్ర సిబ్బందితో సమానంగా వేతనాలను హెచ్చించాలని తెలంగాణా నానగెజిటెడ్ ఉద్యోగుల సంఘం పధాన కార్యదర్శి విజ్ఞప్తి చేశారు

రాష్ట్రంలో పనుతం రాష్ట్రపతి పాలన ఉన్నది కనుక కేంద్ర సిబ్బందికి నిరసనను సవరించడంతోపాటు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ సిబ్బందికి కూడా తదుపరి భత్యం తదితర అలవెన్సులను హెచ్చించవలసి వుందనేనని పేర్కొన్నారు

హత్యకేసుతో సంబంధం గల వ్యక్తి ఆత్మహత్య

మదిర, నవంబర్ 9 పి టి ఐ

గత జూన్ నెల 21 తారీఖు ఒక హత్య కేసుతో సంబంధం ఉన్నదని అభియోగం గల శ్రీ పిలలూరి లక్ష్మీనారాయణ అనే వ్యక్తి "ఎండిన" త్రాగి ఆత్మహత్య చేసుకొన్నారు

హత్య కేసు మదిర మున్సిఫ్ కోర్టు విచారణలో ఉన్నది.

దరఖాస్తు ఫారాల్లో తండ్రి పేరుకు బదులు తల్లిపేరు

విజయవాడ నవంబరు 9 పి టి ఐ

శ్రీమతి పూలదేవిగారు తాయకత్వంగల కమిటీ వివిధ రంగాలకు చెందిన పండుముంది మహిళల బాల్యాలాన్ని ఐక్యంగ సేకరించింది ఈ మహిళలలో డాక్టరు అడ్వొకేట్లు, ప్రొఫెసర్లు, విద్యాసంస్థల ప్రిన్సిపాల్స్ ఉన్నారు

నేటి సమాజంలో స్త్రీల పరిస్థితి, వారికి విద్య వైద్యశాలలు ఉద్యోగవకాశాలను గురించి సమాచారం సేకరించడమేగాక మహిళల సంక్షేమానికి అభివృద్ధి గిరిగీసి వదిలిన చట్టాలు రాజ్యాంగం కింద సమకూర్చబడిన రక్షణలను గురించి సిఫారసులు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఈ కమిటీని నియమించింది

ముసిమస్మృతిలో మహిళలకు ఎటువంటి రక్షణలు లేవని విద్యుద్ధ్రి కార్మిక అసిసులో పని చేసే శ్రీమతి సూర్యకాంతమ్మ తమ బాల్యాలంలో పిర్యాదు చేశారు ముస్లిమేతరులోని బహుభార్యాత్వాన్ని నిషేధించడానికి తక్షణ సంబంధమైన చర్యలు అవసరమని ఆమె కోరారు

చరిత్రలో మహిళలు తండ్రిపేరు బదులు తల్లిపేరు వాడే పద్ధతి పనికి వెళ్ళాలని శ్రీమతి హేమలతా వంగలగుడి అభిప్రాయపడింది

గర్భస్రావాలను ఎట్టి పరిస్థితులలోనూ లేకుండా అనుమతించాలని కొందరు స్త్రీలు కోరారు

వరంగల్: పూల రేణు గుహాకమిటీ సభ్యురాలు బుధవారం నాడు విజయవాడనుండి వరంగల్ వచ్చారు వివిధ రంగాలకు చెందిన మహిళల నిర్వహించిన బాల్యాలం స్వీకరించారు బాల్యాలం ఇచ్చినవారిలో వితాంతమందలి సభ్యురాలుకూడా ఉన్నారు.

వివాహం

శ్రీ సి హెచ్ ఆంజనేయులు తాయుడు కుమారుడు చి॥ హరిదాత్త వారికు శ్రీ పి లోకనాథం తాయుడు కుమార్తె చి॥ఉషాసౌరీలకు గురువారంనాడు ఆర్.టి.సి క్వార్టర్లలోని కళ్యాణి గృహంలో వివాహం జరిగింది.

సికింద్రాబాద్‌లో త్వరలో ఆడిటోరియం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికిందరాబాద్, నవంబర్ 9

ఐదవ పంచవర్ష ప్రణాళిక కాలంలో ఒక ఆడిటోరియమ్ నిర్మించే మూడవ దయ్యాయి.

ఆడిటోరియమ్ నిర్మాణానికి రిజర్వుప్రైస్ సమస్యగా ఉన్నాయని పలువు సహకరిస్తే ఐదవ పంచవర్ష ప్రణాళిక కాలంలో ఇక్కడ ఆడిటోరియమ్ నిర్మించే పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వ విధి పెట్టి శ్రీ భగవాన్‌దాస్ అన్నారు.

శ్రీ ఎస్ బాలచందర్ పీఠ కలెక్టర్ సందర్శనంగా కళాసాగరం ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తూ శ్రీ భగవాన్‌దాస్ పై విధంగా అన్నారు

ఆడిటోరియం నిర్మాణానికి తమ సంస్థ నిధులను సేకరిస్తున్నదని కళాసాగరం అధ్యక్షుడు శ్రీ కేపాటి రెడ్డి చెప్పారు దీని కోసం సలాన్ని కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు

సంస్థ ఉపాధ్యక్షుడు శ్రీ బాలసుబ్రహ్మణ్యం వందన సమర్పణ చేశారు

విజయవాడ బాలిక అపహరణ కేసులో మహిళ అరెస్టు

విజయవాడ, నవంబర్ 9 (పిటిఐ)

ఇక్కడి పటమట పోలీసు స్టేషనుకు చెందిన సబ్-ఇన్‌స్పెక్టరు శ్రీ రంజిత్, రామలాయి అనే తోటకూర రామలక్ష్మిని ఈనెల 6న బొంబాయిలో అరెస్టు చేశారు

విజ్ఞాన అనే 18 సంవత్సరాల బాలిక అపహరణం కేసుతో సంబంధమున్నదన్న కారణంపై ఆమెను అరెస్టు చేశారు.

తిరుపతిలో దుర్గమ్మ అనే ఆమె బాలికను మోసంచేసి బొంబాయిలో వేశ్యా గృహాన్ని నిర్వహిస్తున్న ఈ రామలాయికి విక్రయించివేసింది. అయితే పటమట పోలీసులు ఈ విషయంలో ఒక కేసు రికార్డు చేసి దర్యాప్తు పారంభించే సరికి ఆమె ఈ బాలికను ఈనెల 8వ పటమటలో వదిలేసి వెళ్ళిపోయింది.

బొంబాయి మెట్రోపాలిటన్ కోర్టు ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా ఆమెను జామీనుపై విడుదల చేస్తూ, డిసెంబర్ 4న విజయవాడ మేజిస్ట్రేట్ ముందు హాజరుకావలసిందిగా ఆదేశించారు.

వ్యాపారసరళి

ఉస్మాన్‌గంజ్ ధరలు

మిస్సర్స్ శ్రీ కె అయ్యనారాయణ అండ్ కంపెనీ

9-11-1978

తెల్ల శనగలు	70-00	95-00
పప్పు "	69-00	95-00
పప్పు "	69-00	87-00
పసుపు	400-00	460-00
కందులు	140-00	150-00
ఎర్ర కందులు		
పిన్నవి	180-00	185-00
పెసలు	172-00	175-00
మినుములు	175-00	180-00
శనగలు	225-00	226-00
ఉలవలు	128-00	130-00
నల్లపు	150-00	220-00
పల్లీలు	82-00	85-00
తెల్లపు	80-00	82-00
పుట్టకాయలు	80-00	81-00
మిర్చి	360-00	480-00
చింతపండు	350-00	410-00
ఎల్లిగడ్డ	210-00	340-00
ఉల్లిగడ్డ	40-00	70-00
కుసుమలు	280-00	282-00
ఉత్తులు	225-00	320-00
అనుపాలు	218-00	220-00
పెద్ద కందిపప్పు	225-00	280-00
చిన్న కందిపప్పు	200-00	205-00
మిరపపప్పు	240-00	250-00
పెసరపప్పు	250-00	258-00
శనగపప్పు	258-00	260-00
పరిశనగపప్పు	205-00	210-00
పనియాలు	195-00	226-00
ఇలాకిపాలు	180-00	190-00

ఎన్. జి. రంగా జన్మదినోత్సవం

విడుదల, నవంబర్ (9 పి టి ఐ).

స్థానిక లయన్స్‌క్లబ్ ఇంజా ఇతర సంస్థల ఆధ్వర్యంలో మొన్నరాత్రి శ్రీ ఎన్. జి. రంగా 74వ జన్మదినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో పలువురు ప్రముఖులు ప్రసంగించారు.

సిద్దిపేటలో తరగతుల బహిష్కరణ

సిద్దిపేట, నవంబర్ 9

పట్టణంలో పథకానికి నిరసనగా ఈనెల 6వ సిద్దిపేట కళాశాల విద్యార్థులు తరగతులను బహిష్కరించారు ప్రత్యేక శిబిరంగా రాష్ట్రాన్ని ఏర్పాటుచేయాలని వీరు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

నగరంలో నేడు

హనుమాన్ టెక్డీలోని శైవ దర్శనాలలో సాయంత్రం 6 గంటలకు విశ్వహిందూ పరిషత్ నగరశాఖ ఆధ్వర్యాన గురుపూజకు జయంత్యుత్సవం జరుగుతుంది.

* * *

ఆల్ యూత్ ఫెడ్రేషన్ ఆధ్వర్యంలో శి బేగంపేట రోలింగ్ షీల్డ్ పత్రత్వపోటీలు మధ్యాహ్నం 12-30 గంటలకు అగర్వాల్ జూనియర్ కాలేజీలో జరుగుతాయి హిందీ ఆర్ట్స్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీ రామశర్మ అధ్యక్షత వహిస్తారు.

వివాహ జీవితాన్ని ఆరోగ్య పదంగానూ సంతోష ప్రదంగానూ గడుపుటకు కూర్చుదర్శకులు

